RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ Nizamabad | సంపుటి : 03 Vol: 03 | సంచిక : 42 Vol: 42 | ఫిబ్రవరి 28 శనివారం 2026 February 28 Saturday 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి Editor : rachamallu madhavi | పేజీలు 08 Pages 08 | వెల : రూ. 6.00 Cost: Rs 6.00 |
|---|---|---|---|---|---|---|

దేశంలోనే మొట్ట మొదటిసారిగా తెలంగాణలో 'జీఐ ఆన్ వీల్స్' 2

# కేసు కొట్టివేత

**ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా , మాజీ ఎంపీ కవితతో పాటు ఇతర నిందితులకు ఊరట**





**న్యూఢిల్లీ జన సంఘర్షణ**
ఢిల్లీ మద్యం విధానం కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా మరియు మాజీ ఎంపీ కవితతో పాటు ఇతర నిందితులకు పెద్ద ఊరట లభించింది. ఈ కేసును విచారించిన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరిపై ఉన్న అభియోగాలను కొట్టివేస్తూ సంచలన తీర్పునిచ్చింది. సరైన ఆధారాలు లేకుండానే వీరిపై కేసులు నమోదు చేశారని మండిపడ్డ సీబీఐపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు దర్యాప్తు పూర్తిగా లోపభూయిష్టంగా సాగిందని, కేవలం ఊహాగానాల ఆధారంగానే కుట్ర జరిగిందని ఆరోపించారని న్యాయస్థానం స్పష్టం చేసింది. సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో ఎటువంటి మెరిట్ లేదని పేర్కొంటూ, కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా మొత్తం 23 మందిని ఈ కేసు నుండి డిశ్చార్జ్ చేస్తున్నట్లు వెల్లడించింది. దర్యాప్తు సంస్థలు ఆరోపించినట్లుగా మద్యం పాలసీలో ఎటువంటి అక్రమాలు జరిగినట్లు నిరూపించడంలో సీబీఐ విఫలమైందని కోర్టు అభిప్రాయపడింది. గతంలో ఎక్సైజ్ పాలసీపై న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమకు అనుకూలంగా ఉన్నాయని సీబీఐ చేసిన ప్రకటనలపై కూడా కోర్టు స్పష్టత కోరింది. ఆధారాలు లేని కేసును నడిపిన అధికారులపైనే దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం వ్యాఖ్యానించడం గమనార్హం. 2021లో తీసుకొచ్చిన ఈ మద్యం విధానంలో మనీ లాండరింగ్ జరిగిందని, లైసెన్స్‌దారులకు ప్రయోజనం చేకూర్చి ప్రతిఫలంగా నిధులు పొందారని సీబీఐ, ఈడీలు గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే

➤ మిగతా 2వ పేజిలో..

## పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి

**సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్ జన సంఘర్షణ**
తెలంగాణ రాష్ట్రంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడం మరియు దోమల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. నగర పరిధిలో ప్రజలు నిర్దేశించిన ప్రాంతాల్లోనే చెత్త వేసేలా విస్తృత అవగాహన కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ఆధునిక సాంకేతికతను జోడించాలని, ముఖ్యంగా వీధి దీపాల నిర్వహణ కోసం ప్రతి పోల్‌కు ప్రత్యేక నంబర్ కేటాయించి, వాటిని సెంట్రల్ డ్యాష్ బోర్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. దీనివల్ల ఎక్కడైనా

➤ మిగతా 2వ పేజిలో..

## నడిగడ్డ మద్దతు బీఆర్ఎస్‌కే

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**గద్వాల జన సంఘర్షణ**
తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, నడిగడ్డ (గద్వాల ప్రాంతం) ప్రజల మద్దతు మాత్రం ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీకే ఉందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నడిగడ్డ ప్రజలు చూపిన స్ఫూర్తి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాల్సిన అవసరం

➤ మిగతా 2వ పేజిలో..

## పాక్, ఆఫ్ఘాన్‌ల మధ్య యుద్ధం



**న్యూఢిల్లీ జన సంఘర్షణ**
పాకిస్థాన్ మరియు అఫ్ఘానిస్థాన్ దేశాల మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు యుద్ధానికి దారితీశాయి. అఫ్ఘానిస్థాన్‌పై పాక్ సైన్యం వైమానిక దాడులను ప్రారంభించడంతో ఇరు దేశాల మధ్య బహిరంగ యుద్ధం మొదలైంది. ఈ పరిణామాలపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పందిస్తూ, తమ సహనం నశించిందని, ఇకపై అఫ్ఘాన్‌తో నేరుగా తలపడతామని సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించారు. గురువారం రాత్రి అఫ్ఘాన్ జరిపిన దాడులకు ప్రతిచర్యగా పాకిస్థాన్ 'ఆపరేషన్ గజబ్ లిల్ హక్' పేరుతో వైమానిక దాడులు చేపట్టింది. కాబుల్, కాందహార్, పక్తియా ప్రావిన్స్‌లలో ఈ దాడులు జరిగాయని, భారీ శబ్దాలతో పేలుళ్లు సంభవించాయని తాలిబన్ వర్గాలు ధృవీకరించాయి. ఈ దాడుల వల్ల ప్రాణనష్టంపై ఇరు దేశాలు భిన్నమైన ప్రకటనలు చేస్తున్నాయి. 55 మంది పాక్ సైనికులు మరణించారని అఫ్ఘాన్ ప్రకటించగా, పాక్ ప్రభుత్వం మాత్రం కేవలం ఇద్దరు సైనికులు మాత్రమే మరణించారని పేర్కొంది. అదే సమయంలో అఫ్ఘాన్ వైపు 133 మంది మరణించారని, వందలాది మంది గాయపడ్డారని ఇస్లామాబాద్ వెల్లడించింది. సరిహద్దుల్లో నెలకొన్న ఈ భీకర పోరుతో ఇరు దేశాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ముఖ్యంగా

➤ మిగతా 2వ పేజిలో..

## ఘోర రోడ్డు ప్రమాదం... ముగ్గురు మృతి

**నంద్యాల జన సంఘర్షణ**
నంద్యాల జిల్లా డోన్ సమీపంలో జరిగిన భీకర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మరణించారు. బెంగళూరు-హైదరాబాద్ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న కారు, ఎదురుగా వస్తున్న క్రేన్‌ను బలంగా ఢీకొనడంతో ఈ ఘోరం జరిగింది. కర్ణాటకకు చెందిన ప్రమోద్ అనే వ్యక్తి తన కుటుంబంతో కలిసి హైదరాబాద్

➤ మిగతా 2వ పేజిలో..

# పాక్, ఆఫ్ఘాన్‌ల మధ్య యుద్ధం

**మొదటిపేజీ తరువాయి..** ఆఫ్ఘాన్ మీడియా విడుదల చేసిన 'సూసైడ్ స్క్వాడ్' చిత్రాలు కలకలం రేపుతున్నాయి. పేలుడు పదార్థాలు అమర్చిన దుస్తులు, కారు బాంబులతో ప్రధాన లక్ష్యాలపై దాడులు చేసేందుకు ఒక ప్రత్యేక బెటాలియన్ సిద్ధంగా ఉందని వార్తలు రావడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. గురువారం పాక్ సైనిక స్థావరాలపై ఆఫ్ఘాన్ జరిపిన ప్రతీకార దాడులే ఈ యుద్ధ వాతావరణానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. కాబూల్ వాసులు ఈ దాడులను చూసి తొలుత భూకంపంగా భావించామని, పరిస్థితి అత్యంత భయానకంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఇరు దేశాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు పొరుగు దేశమైన ఇరాన్ ముందుకు వచ్చింది. ఉద్రిక్తతలను తగ్గించి మధ్యవర్తిత్వం వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ప్రకటించింది. రెండు ఇస్లామిక్ దేశాల మధ్య జరుగుతున్న ఈ ఘర్షణ ప్రాంతీయ సుస్థిరతకు ముప్పుగా పరిణమిస్తుందని అంతర్జాతీయ సమాజం ఆందోళన చెందుతోంది. ఒకవైపు వైమానిక దాడులు, మరోవైపు ఆత్మాహుతి దళాల హెచ్చరికలతో సరిహద్దు ప్రాంతం ప్రస్తుతం రణరంగంగా మారింది.

# కేసు కొట్టివేత

**మొదటిపేజీ తరువాయి.** పలువురు కీలక నేతలను అరెస్ట్ చేయగా, వారు సుదీర్ఘ కాలం తర్వాత బెయిల్‌పై విడుదలయ్యారు. ప్రస్తుతం రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో నిందితులందరికీ క్లీన్ చిట్ లభించినట్లయింది. అయితే, ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఐ అధికారులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. రాజకీయంగా దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఈ కేసులో, ఆధారాలు లేవని కోర్టు తేల్చిచెప్పడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. విచారణ సంస్థలు తమ వాదనలను బలంగా వినిపించలేకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# పారిశుధ్యంపై దృష్టి సారించాలి

**మొదటిపేజీ తరువాయి..** సమస్య తలెత్తితే సాంకేతికత సాయంతో తక్షణమే పరిష్కరించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.
ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ నిబంధనలను కఠినతరం చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. హోటల్ కిచెన్‌లలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించడం ద్వారా నిరంతర పర్యవేక్షణ సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆహార నాణ్యతను తనిఖీ చేసేందుకు ప్రత్యేక మానిటరింగ్ వింగ్‌ను ఏర్పాటు చేయాలని, హోటళ్లకు రేటింగ్ మరియు సర్టిఫికేషన్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అలాగే అగ్నిప్రమాదాల నివారణకు అధునాతన అగ్నిమాపక పరికరాలను అందుబాటులోకి తెచ్చుకోవాలని మార్గనిర్దేశం చేశారు.
నగరంలో నీటి వనరుల సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు సిగ్నల్ జంక్షన్లు, ప్రధాన సర్కిళ్లలో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ (ఇంగుడు గుంతలు) నిర్మించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రాథమికంగా కొన్ని ప్రాంతాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా ఈ విధానాన్ని అమలు చేయాలని, తద్వారా భూగర్భ జలమట్టం పెరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ఇతర శాఖాధిపతులు పాల్గొని, కోర్ అర్బన్ రీజియన్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని గరిష్టంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అధికారులకు స్పష్టం చేశారు.

# నడిగడ్డ మద్దతు బీఆర్ఎస్‌కే

**మొదటిపేజీ తరువాయి..** ఉందని పిలుపునిచ్చారు. సర్పంచ్ స్థాయి నుండి మున్సిపల్ ఎన్నికల వరకు పార్టీ సాధించిన విజయాలే బీఆర్ఎస్ బలానికి నిదర్శనమని, ముఖ్యంగా ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి వంటి ప్రాంతాల్లో ప్రజలు పార్టీని గుండెల్లో పెట్టుకున్నారని కొనియాడారు.
ఇదే సమయంలో ప్రస్తుత కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన కొనసాగుతోందని, నాగర్‌కర్నూల్‌లో పసిపాప మరణం, కోదాడలో దళిత యువకుడి లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నాయని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల ఇళ్లను కూల్చివేయడం వంటి చర్యలు ప్రజలను రోడ్డున పడేశాయని ఆక్షేపించారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ఉండేవని, కానీ నేడు అవినీతి, అరాచకం రాజ్యమేలుతున్నాయని విమర్శించారు. పల్లె ప్రకృతి వనాలను ధ్వంసం చేయడం, మౌలిక వసతులను నిర్లక్ష్యం చేయడం వల్ల రాష్ట్ర ప్రగతి కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, రైతు బంధు రాక, ఎరువుల కొరతతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అసలు స్వరూపం ప్రజలకు అర్థమైందని, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు వంటి నాయకులు నిబద్ధతతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. అధికార పార్టీ రాబోయే రోజుల్లో కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉందని, పార్టీ శ్రేణులంతా అప్రమత్తంగా ఉండి ఎదురుదాడి చేయాలని సూచించారు. భవిష్యత్తులో మళ్ళీ కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘోర రోడ్డు ప్రమాదం... ముగ్గురు మృతి

**మొదటిపేజీ తరువాయి..** వెళ్తుండగా జగదూతి గ్రామం వద్ద ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాద ధాటికి కారు పూర్తిగా నుజ్జునుజ్జు కాగా, అందులో ప్రయాణిస్తున్న ఒక మహిళ మరియు ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన ప్రమోద్‌ను స్థానికులు మరియు పోలీసులు వెంటనే 108 వాహనంలో డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సీఐ రాకేష్, ఎస్సై మమత ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అతి వేగమే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు ప్రారంభించారు.

## దేశంలోనే మొట్టమొదటిసారిగా

## తెలంగాణలో 'జీఐ ఆన్ వీల్స్'

**హైదరాబాద్**
దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో 'జీఐ ఆన్ వీల్స్' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భౌగోళిక గుర్తింపు పొందిన తెలంగాణ విశిష్ట కళారూపాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం మరియు వాటికి ప్రాచుర్యం కల్పించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, సాంస్కృతిక అవగాహన లేని సమాజం అభివృద్ధి చెందలేదని, యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులపై రాష్ట్రానికి చెందిన ఆరు ప్రముఖ హస్తకళల చిత్రాలను ప్రదర్శిస్తున్నారు. ఇందులో పోచంపల్లి ఇక్కత్, వరంగల్ తివాచీలు, కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట చీరలు, చెరియల్ స్క్రోల్ పెయింటింగ్స్ మరియు నిర్మల్ పెయింటింగ్స్ ఉన్నాయి. బస్సులపై ఈ అలంకరణల ద్వారా గ్రామీణ కళాకారుల నైపుణ్యం రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శితమవుతుందని, తద్వారా వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ డిజైన్లను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించగా, వారికి ఈ సందర్భంగా నగదు బహుమతులు అందజేశారు. ప్రస్తుతం తెలంగాణలో 18 ఉత్పత్తులకు భౌగోళిక గుర్తింపు ఉంది. ఈ గుర్తింపు వల్ల సంప్రదాయ కళలు పరిరక్షించబడటమే కాకుండా, నకిలీల నివారణకు మరియు కళాకారుల ఆర్థిక స్థిరత్వానికి అవకాశం కలుగుతుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ హరి చందన దాసరి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జీఐ గుర్తింపు సాధనలో కృషి చేసిన వారికి మరియు ఆయా కళారూపాల్లో రాణిస్తున్న కళాకారులను ఈ వేదికపై ఘనంగా సన్మానించారు. ప్రజా రవాణా వ్యవస్థను ఒక సృజనాత్మక వేదికగా మార్చి, రాష్ట్ర వారసత్వాన్ని భావితరాలకు అందించడంలో ఈ 'జీఐ ఆన్ వీల్స్' ఒక కీలక అడుగుగా నిలుస్తుందని అధికారులు స్పష్టం చేశారు.
పోలవరం ఎడమ కాలువకు గతంలో పైసా వెచ్చించలేదు

# కూటమి అధికారంలోకి వచ్చాక రూ.1,200 కోట్లు ఖర్చు

**మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి**

**అమరావతి, ఫిబ్రవరి27** : ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. వైసీపీ పాలనలో పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1,200 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ఈ ఏడాదిలోనే ఎడమ కాలువ పనులను పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్‌పై అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాజెక్ట్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. 8 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నీరు సరఫరా చేయడమే లక్ష్యమని వివరించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీరు అందించాలనే ఆలోచనతో ప్రాజెక్ట్ ముందుకు సాగుతోందని మంత్రి చెప్పారు. ప్రస్తుత బడ్జెట్‌లో పేజ్-1, పేజ్-2 పనుల కోసం రూ.600 కోట్లు కేటాయించామని తెలిపారు. ఉత్తరాంధ్రలోని మిగతా ప్రాజెక్టులకు కూడా నిధులు కేటాయించామని తెలిపారు. రమణయ్యపేట ఛానల్ ఆక్రమణలపై ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు అడిగిన ప్రశ్నకు కూడా మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చారు. రమణయ్యపేట కాలువ ఆక్రమణలు కాకినాడ రూరల్ మండలం గుండా వెళుతున్నట్టు తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు ఉమ్మడి సర్వే నిర్వహిస్తున్నాయని, ఇప్పటి వరకు 84 ఆక్రమణలు జరిగాయని గుర్తించినట్టు చెప్పారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సమన్వయం చేసుకుని ఆక్రమణలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కొన్ని చోట్ల ఇరిగేషన్ భూమిని ఇళ్ల స్థలాలుగా మార్చాలని కోరుతున్నారన్నారు. అలా చేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయడంపై దృష్టి సారించామని మంత్రి తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ, ఇరిగేషన్ కెనాల్‌లను మున్సిపాలిటీకి అప్పగించాలా, ఇరిగేషన్ చేయాలా అనే అంశంపై సందిగ్ధం నెలకొందని, దీనిపై సమీక్ష చేసి తగిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

**కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఆనాడే చెప్పా**

**కష్టకాలంలో అండగా నిలిచి వారిందరికీ కృతజ్ఞతలు**

**ఢిల్లీ కోర్టు తీర్పుపై కవిత హర్షం**

**హైదరాబాద్, ఫిబ్రవరి27** : న్యాయవ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు. తను నిందితురాలిగా ఉన్న ఢిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది.

## అహోబిలంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి**

**నంద్యాల, ఫిబ్రవరి27** : ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రం దిగువ అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రహ్లాద వరద స్వామి మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మోహిని అలంకృతుడైన స్వామి పల్లకిలో కొలువుదీరి ఆలయ తిరు వీధుల్లో ఊరేగుతూ అహోబిలం మఠానికి చేరుకున్నారు. పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ తొలి పూజ చేశారు. అనంతరం చత్రవట నరసింహస్వామి ఆలయానికి చేరుకోగా అర్చకులు వేదమంత్రాలతో పూజ చేశారు. భక్తుల కోరిక మేరకు ఇళ్ల చెంతకు స్వామి చేరుకోగా ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఎగువ అహోబిలంలో జ్వాలా నరసింహస్వామి వేణుగోపాలస్వామి అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేతంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఏవో రామానుజన్, ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

**బకాయల కోసం రూ.745 కోట్లు విడుదల**

**హైదరాబాద్, ఫిబ్రవరి27** : తెలంగాణ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిలు రూ.745 కోట్లు విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు తాజాగా బకాయిలు విడుదలయ్యాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిల విషయంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఆయన ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు రూ.745 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపిన తర్వాత పెండింగ్ బిల్లులను విడతల వారీగా క్లియర్ చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన రూ.745 కోట్లతో ఉద్యోగులకు పెద్ద ఊరట లభించినట్లయింది. కేవలం ఉద్యోగులకే కాకుండా, గ్రామాల్లో అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వం అదనంగా రూ389 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ నిధుల విడుదల ద్వారా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతం కావడంతో పాటు, ఎంతోమంది ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని అంటున్నారు.

## మా పెళ్లి విందుకు రండి

**మోదీ అమిత్‌షాలను ఆహ్వానించిన విరోషా జంట**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి27** : గురువారం పెళ్లి చేసుకున్న హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న రిసెప్షన్ ఏర్పాట్లలో ఉన్నారు. గురువారం ఉదయం 10.10 గంటలకు మూడు ముళ్ల బంధంతో ఇద్దరూ ఒక్కటయ్యారు. ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్‌లో వీరి పెళ్లి జరిగింది. ఉదయం తెలుగు సంప్రదాయం ప్రకారం.. సాయంత్రం కొడవ సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిగింది. ఈ పెళ్లికి అతి కొద్ది మంది బంధుమిత్రులను మాత్రమే ఆహ్వానించారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో చాలా గ్రాండ్‌గా రిసెప్షన్ నిర్వహించనున్నారు. రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. విజయ్, రష్మికలు శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న రిసెప్షన్‌కు రావాలని ప్రధానికి ప్రత్యేక ఆహ్వానం అందించారు. అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిశారు. పెళ్లి రిసెప్షన్‌కు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్విటేషన్‌తో పాటు వినాయకుడి విగ్రహాన్ని కూడా ఆయనకు అందించారు. విజయ్, రష్మికల జంట ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# 93 వేల మంది చేనేత కార్మికులకు పెన్షన్

**నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నాం**

**అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి సవిత**

**అమరావతి, ఫిబ్రవరి27** : వ్యవసాయం తర్వాత అత్యధిక మంది చేనేత రంగంపై ఆధారపడ్డారని మంత్రి సవిత తెలిపారు. చేనేత కార్మికులను సంక్షేమ పథకాలతో పాటు అండగా నిలుస్తున్నామని చెప్పారు. చేనేత కార్మికుల సంక్షేమంపై అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు ప్రశ్న లేవనెత్తగా.. మంత్రి సవిత సమాధానమిచ్చారు. వైసీపీ హయాంలో చేనేత సంక్షేమ పథకాలు రద్దు చేశారని.. థ్రిఫ్ట్ నిధులను నిలిపివేశారని ఆరోపించారు. ప్రస్తుతం 50 ఏళ్లు దాటిన చేనేత కార్మికులందరికీ నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. 93 వేల మంది చేనేత కార్మికులు ఈ పెన్షన్ పొందుతున్నారని మంత్రి వివరించారు. ఏప్రిల్ నుంచి పవర్ లూం, హ్యాండ్ లూంలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. వడ్డీ భారం తగ్గించేందుకు పావలా వడ్డీకే రుణాలు అందిస్తున్నామన్నారు. ముడి సరుకు సరఫరాపై 15 శాతం రాయితీ ఇస్తున్నామని, ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద చేనేతలకు 10 అవార్డులు వచ్చాయని చెప్పారు. వైసీపీ హయాంలో కేంద్రం నుంచి అప్కో పేరిట రూ.120 కోట్లు తెచ్చి దారి మళ్లించారని, దీనివల్ల చేనేత కార్మికులు ఇబ్బంది పడ్డారని మంత్రి సవిత సభలో తెలియజేశారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక



# నరేంద్ర మోదీ మిషన్-విజన్ పత్రం లోగో, కవర్ పేజీల ఆవిష్కరణ...

❑ **లోగో, కవర్ పేజీలు (ముఖచిత్రాలు) ఆవిష్కరించిన డా.కె.లక్ష్మణ్...**

హైదరాబాద్ బ్యూరో/ ఫిబ్రవరి 27( జనసంఘర్షణ )



తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు రూపొందించిన నరేంద్ర మోదీ మిషన్-విజన్ పత్రం త్రిభాషా మూడు సంపుటాల ప్రాజెక్ట్‌కు సంబంధించిన లోగో, కవర్ పేజీలు (ముఖచిత్రాలు)ను బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్ ఆవిష్కరించారు. శుక్రవారం నాడు హైదరాబాద్ అశోక్ నగర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమం ప్రాజెక్ట్ ప్రగతిలో కీలక ఘట్టంగా నిలిచింది. ఈ సందర్భంగా డా.కె.లక్ష్మణ్ మాట్లాడుతూ సమకాలీన నాయకత్వం, పరిపాలనా మైలురాళ్లను పత్రరూపంలో సమగ్రంగా అందించే ఇలాంటి గ్రంథాలు అధ్యయన అవసరాలకు, ప్రజల్లో అవగాహన విస్తరణకు ఉపయోగకరంగా నిలుస్తాయని పేర్కొన్నారు. డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు రూపొందించిన ఈ త్రిభాషా ప్రచురణ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవన ప్రయాణం, నాయకత్వ మైలురాళ్లు, విధాన కార్యక్రమాలు, జాతీయ స్థాయి కృషిని సమగ్రంగా ప్రతిబింబించే మూడు సంపుటాల సూచిక గ్రంథంగా సిద్ధమవుతోంది. ఈ గ్రంథాల రచనా ప్రక్రియ గత ఐదు నెలలుగా నిరంతరంగా కొనసాగుతోంది. ఆవిష్కరించిన లోగో, కవర్ పేజీలు ప్రాజెక్ట్ పూర్తయ్యేంత వరకు అధికారిక రూపంగా వినియోగంలో ఉంటాయి. త్రిభాషా సంపుటాల కవర్ పేజీలు అన్ని అధికారిక అవసరాలు, సోషల్ మీడియా ప్రసారం కోసం వినియోగించబడతాయి. మార్చి నెల చివరి వారంలో న్యూఢిల్లీలో ఈ త్రిభాషా గ్రంథాల ఆవిష్కరణ నిర్వహించబడుతుంది. తెలుగు, ఆంగ్లం, హిందీ మూడు భాషల్లో ఈ గ్రంథాలు వెలువడనున్నాయి.

# సేవాలాల్ మహారాజ్ 287 అధికారిక జయంతి వేడుకలు..

బాన్సువాడ: ఫిబ్రవరి 27 (జనసంఘర్షణ)





బాన్సువాడ పట్టణంలోని భారత్ గార్డెన్స్‌లో జరిగిన సేవాలాల్ మహారాజ్ 287వ అధికారిక జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి, పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, భారీ ఎత్తున హాజరైన బంజార సోదర సోదరీమణులు. ఉత్సవాల్లో ప్రధానమైన భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని బంజారా సంఘం నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ..గిరిజన సోదర సోదరీమణులందరికీ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు..సేవలాల్ మహారాజ్ జన్మించింది. బంజారా కుటుంబంలో అయినా అందరికి ఆదర్శంగా నిలిచారు. సేవలాల్ మహారాజ్ కారణజన్ములు. వారి సందేశం, బోధనలు, సూచనలు నాటికి, నేటికి అందరికీ ఆదర్శం, మనం అందరం ఆచరించాలి. సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు మరవలేనివి..గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచే విదంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. గిరిజనుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నది.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ అన్ని మండలాల బంజారా సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై రైతుల ఆందోళన-జానకంపేట్‌లో సొసైటీ ఎదుట నిరసన

ఎడపల్లి: ఫిబ్రవరి, 27 ( జన సంఘర్షణ )

ఎడపల్లి మండలంలో జానకంపేట్ గ్రామంలో యూరియా కొరత సమస్య తీవ్రరూపం దాల్చింది. నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలం పరిధిలో ఉన్న ఈ గ్రామంలో రైతులు వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు భారీగా చేరుకుని నిరసన చేపట్టారు. సరైన సమయంలో యూరియా అందకపోవడం వల్ల పంటలు నష్టపోతున్నామని, దిగుబడులు తగ్గిపోతు న్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కోసం ఎరువుల గిడ్డంగికి తాళం వేసి తమ నిరసనను వ్యక్తపరిచారు. రైతుల ఆందోళన ప్రకారం, ప్రస్తుత యూరియా కేటాయింపు విధానం స్థానిక రైతులకు





అనుకూలంగా లేదని ఆరోపిస్తూ, గ్రామ అవసరాలను పరిగణలోకి తీసుకోకుండా ఇతర ప్రాంతాల రైతులకు అధిక కేటాయింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ముందుగా జానకంపేట్ గ్రామ రైతుల అవసరాలను గుర్తించి యూరియా సరఫరా చేయాలని వారు డిమాండ్ చేస్తూ, పంటల కీలక దశలో ఎరువుల కొరత తీవ్ర నష్టానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక ప్రభుత్వం అమలు చేస్తున్న ఆన్‌లైన్ బుకింగ్ విధానం కూడా సమస్యగా మారిందని రైతులు తెలిపారు. చాలామందికి డిజిటల్ విధానంపై అవగాహన లేకపోవడంతో సమయానికి యూరియా పొందలేకపోతున్నారని చెప్పారు. గతంలో ఉన్న ప్రత్యక్ష పంపిణీ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సిద్ది రామేశ్వర్ సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చించారు. అవసరమైన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సరఫరా ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలియజేశారు. అధికారుల హామీతో రైతులు ఆందోళనను తాత్కాలికంగా విరమించారు.

# సమగ్ర శిక్ష గ్రాంట్లు-పీఎం శ్రీ నిధులు మార్చి మొదటి వారంలోగా ఖర్చు చేయాలి..


కామారెడ్డి: ఫిబ్రవరి 27 (జనసంఘర్షణ)




సమగ్ర శిక్ష గ్రాంట్లు పీఎం శ్రీ పథకం కింద మంజూరైన నిధులను మార్చి నెల మొదటి వారంలోగా పూర్తిగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎంఈఓలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఎవశీ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలోని అన్ని పీఎం శ్రీ పథకం కింద పాఠశాలల్లో సివిల్ వర్క్సతో పాటు ఇతర ఇంటర్వెన్షన్ల వారీగా కేటాయించిన నిధులను వచ్చే నెల మొదటి వారంలోగా పూర్తిగా ఖర్చు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి మొదటి వారంలో నిబంధనలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించి, సివిల్ పనులు పూర్తి చేసి, సంబంధిత బిల్లులను ట్రెజరీలో సమర్పించాలని ఆదేశించారు. అవసరమైతే ట్రెజరీ అధికారులతో సంప్రదించి, పూర్తయిన పనులకు సంబంధించిన నిధులు వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని, నిర్దేశిత గడువులోగా మొత్తం పనులు పూర్తి చేసి నిధులు వినియోగించాలని ఎంఈఓలకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల వారీగా పనుల పురోగతిని ఎంఈఓలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, టీఎస్‌డబ్ల్యూఐ ఇంజినీర్ సంతోష్, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# పదివేల ఆర్థిక సహాయం అందించిన నల్ల శ్రీను

భద్రాద్రి కొత్తగూడెం. ఇల్లందు ప్రతినిధి. ( జన సంఘర్షణ)




మూడో వార్డు అభివృద్ధి కోసం చెత్తబుట్టల ఏర్పాటు చేయడానికి ?10,000 ఆర్థిక సహాయం అందించిన నల్లా శ్రీనుని అభినందించారు. ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేయగా, మూడో వార్డు కౌన్సిలర్ అజ్మీర వంశీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి స్వచ్ఛత కోసం ముందుకు వచ్చిన నల్లా శ్రీను సేవాభావాన్ని ప్రశంసించారు. చెత్తబుట్టల ఏర్పాటు ద్వారా వార్డులో పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. ఆర్థిక సాయం అందించిన నల్లా శ్రీను మాట్లాడుతూ..తమ వార్డు శుభ్రత కోసం చిన్న సహాయం చేయడం తనకు ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్‌లో జరిగిన సంఘటన పై నిందితులను వెంటనే అరెస్టు చేయాలి..

హైదరాబాద్ బ్యూరో /ఫిబ్రవరి 27(జనసంఘర్షణ )



నాగర్ కర్నూల్ బాధితులకు రక్షణ కల్పించాలి. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి. డాక్టర్ విశారదన్ మహారాజ్...బాగ్ లింగంపల్లిలో నిందితులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. అనంతరం డిజిపిని కలిసి వినతిపత్రం సమర్పించిన విశారదన్ మహారాజ్ విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి వైసిపి బొత్స సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది..

హైదరాబాద్ బ్యూరో /ఫిబ్రవరి 27( జనసంఘర్షణ )



మాజీ మంత్రి వైసిపి నాయకులు బొత్స సత్యనారాయణ మైల్డ్ బ్రెయిన్ స్ట్రోక్ తో గురువారం అర్ధరాత్రి రెండు గంటలకు బంజారాహిల్స్ లోని సిటీ న్యూరో ఆసుపత్రిలో చేరారు. ఆయనకు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చికిత్స నిర్వహించారు. శుక్రవారం ఆయన ఆరోగ్య పరిస్థితి మెరుగుపడి నిలకడగా ఉంది. ఆయన ఆరోగ్యం పై ఎలాంటి ఆందోళన అవసరం లేదని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలోని రూమ్ నెంబర్ 205 లో ఉన్నారు. ఆయనను శనివారం డిశ్చార్జ్ చేసేందుకు అవకాశం ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. బొత్స సత్యనారాయణ ఆరోగ్యం ప్రస్తుతం బాగుంది అని కూడా వారు తెలిపారు.

# తాళం వేసిన తాళం వేసిన ఇంట్లో చోరీ...

నాగిరెడ్డిపేట: ఫిబ్రవరి27(జనసంఘర్షణ)



మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన ధన్నారం దేవయ్య ఇంటిలో చోరీ జరిగినట్లు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. డయల్ 100కు సమాచారం అందగా విచారణలో భాగంగా తెలిసిన వివరాల ప్రకారం, ఇంటివారు జనవరి నెల నుండి హైదరాబాద్‌లో నివసిస్తూ జీవనోపాధి కోసం ఆటో నడుపుతున్నారు. శుక్రవారం తమ గ్రామానికి వచ్చి ఇంటిని పరిశీలించగా, అల్మిరాలో ఉంచిన సుమారు 25 తులాల వెండి ఆభరణాలు కనిపించలేదు. ఈ విషయమై మేము వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించి, బాధితుని వద్ద నుండి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ ప్రతిని బాధితునికి అందజేసినట్టు ఎస్సై తెలిపాడు.

# జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

లింగంపేట్: ఫిబ్రవరి 27 (జనసంఘర్షణ)




లింగంపేట్ మండలంలోని మోతే గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామస్తులు మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, నయాబ్ తాసిల్దార్ రాందాస్ కు వినతి పత్రం అందించారు. గ్రామంలో 680 ఎకరాలలో పంట సాగు చేసినట్లు రైతులు తెలిపారు. మండలంలోని పర్మల్ల గ్రామంలో, గాంధారి మండలంలో జొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. కొనుగోలు కేంద్రాలకు జొన్నలను తరలించడానికి రైతులపై అధిక రవాణా భారం పడుతుందని తెలిపారు. అధికారులు స్పందించి మోతే గ్రామంలో మణుగూరు కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వజీర్ సుజాత భాయి, అశోక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
శనివారం
28 ఫిబ్రవరి 2026

# రైతుల అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

- **బైంసాలో రైతులకు సబ్సిడీతో ఆధునిక వ్యవసాయ పరికరాల పంపిణీ.**

బైంసా: ఫిబ్రవరి 27 (జన సంఘర్షణ)

బైంసా పట్టణంలోని ఎస్ఎస్ ఫ్యాక్టరీలో సబ్-మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకానైజేషన్ పథకం ద్వారా రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధునిక వ్యవసాయ పనిముట్లను 50 శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్జాపూర్ గ్రామానికి చెందిన పంచగూడి రాణి, గజ్జి గారి గంగామణి, వాలేగాం గ్రామానికి చెందిన జ్యోతి, వానల్‌పాడ్ గ్రామానికి చెందిన శకుంతల బాయి లకు రోటవేటర్లు అందజేయగా, కోతల్ గావ్‌కు చెందిన సాయినాథ్ రావుకు పవర్ రీడర్‌ను అందించారు. అదేవిధంగా స్ప్రే పంపులు, రోటవేటర్లు తదితర ఆధునిక వ్యవసాయ పరికరాలను రైతులకు పంపిణీ చేశారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమం గ్రామీణ వ్యవసాయ రంగానికి ఊతమిచ్చే చర్యగా స్థానికులు అభిప్రాయపడ్డారు. పెరుగుతున్న సాగు ఖర్చులు, కార్మికుల కొరత వంటి సమస్యల నేపథ్యంలో స్ప్రే పంపులు, రోటవేటర్ల వంటి పరికరాలు రైతులకు సమయంతో పాటు ఖర్చు తగ్గింపులో సహాయపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇటువంటి పథకాలు సక్రమంగా అమలు అయితే చిన్న, మధ్య తరహా రైతుల ఉత్పాదకత పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని చెప్పారు.



పరికరాల పంపిణీతో పాటు వాటి వినియోగంపై శిక్షణ, సాంకేతిక సహాయం కూడా అందిస్తే రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పసుపు పంట క్షేత్రాలను సందర్శించిన కలెక్టర్

నిజామాబాద్, ఫిబ్రవరి 27 (జన సంఘర్షణ )

పసుపు సాగులో నిజామాబాద్ జిల్లా ప్రత్యేకతను కలిగి ఉన్న నేపథ్యంలో, కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం మునిపల్లి శివారులోని పసుపు పంట క్షేత్రాలను సందర్శించారు. ఆలూరి పెద్ద మల్లయ్యకు చెందిన పసుపు సాగు క్షేత్రాన్ని ఆసక్తితో పరిశీలించారు. పసుపు సాగు విధానం, నేల స్వభావం, అనుకూలమైన రకాల గురించి రైతును అడిగి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా పసుపు తవ్వే విధానం, ఉడకబెట్టే విధానం, ప్రాసెసింగ్ చేసే పద్ధతి, పసుపు పంటను కోల్డ్ స్టోరేజ్లో నిల్వ చేయు విధానం ఇలా విడతల వారీగా ప్రాసెసింగ్ ప్రక్రియ గురించి రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పసుపులో నాణ్యత ప్రమాణాలు పాటించడం వల్ల మార్కెట్లో పసుపు కు మంచి ధర వస్తుందని, ఎక్కువ తేమ శాతం ఉన్న పసుపునకు తక్కువ రేటు రావడం జరుగుతుందని తెలిపారు. తేమ శాతం 12-15 మోతాదులో ఉన్న పంటకు మార్కెట్లో ప్రస్తుతం మంచి రేటు పలుకుతోందని రైతులు ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు. అయితే అకాల వర్షాల వల్ల కల్లాలు లేనందున పసుపు తడిసిపోయి నాణ్యత దెబ్బతిని నష్టపోతున్నామని, కమ్యూనిటీ కల్లాలు ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ ముస్కు సాయి రెడ్డి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, శ్రీనివాస్, మండల ఉద్యానశాఖ అధికారి రాజు, మండల వ్యవసాయ అధికారిణి దేవిక, ఏఈఓ భాస్కర్ నాయక్, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులు, రైతులు ఉన్నారు.



**నిజామాబాద్ మార్కెట్ యార్డు సందర్శన**

అనంతరం కలెక్టర్ నిజామాబాద్ మార్కెట్ యార్డును సందర్శించారు. రైతులు అమ్మకానికి తెచ్చిన పసుపు నిల్వలను పరిశీలించారు. పసుపు పంటకు లభిస్తున్న గిట్టుబాటు ధర, క్రయ విక్రయాల గురించి మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డిని, కార్యదర్శి అపర్ణను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ.నామ్ విధానం ద్వారా పంట కొనుగోలు ప్రక్రియ గురించి ఆరా తీశారు. రైతులు నష్టపోకుండా, వారికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## తానూరులో రాష్ట్రస్థాయి సీఎం కప్ విజేతలకు ఘన సన్మానం

తానూర్, ఫిబ్రవరి27 (జన సంఘర్షణ)



తానూరుమండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శు క్రవారం రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలో ప్రతిభ కనబరిచిన యువకులకు సన్మానించడం జరిగింది. రెజ్లింగ్ పోటీలో జూనియర్ బాయ్స్ విభాగంలో శివప్రసాద్, సబ్ జూనియర్ విభాగంలో, గంగ ప్రసాద్, యోగాలో దిలీప్ రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరిచి ప్రశంస పత్రం అందుకున్నారు. వీరికి మండల స్థాయి అధికారులు సన్మానించడం జరిగింది. ఎంఈఓ నరేందర్, తాసిల్దార్ మహేందర్, తానూరు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబు కోలూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు..

బోధన్: ఫిబ్రవరి 27జన సంఘర్షణ



నవీపేట మండల కేంద్రంలో శుక్రవారం రైతులు యూరియా ఈ-యాప్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బాసర ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువులు నమోదు చేసుకోవడంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాత పద్ధతిలోనే ఎరువులు సరఫరా చేయాలని వారు కోరారు. యాప్ ఓపెన్ చేస్తే సర్వర్ మొరాయిస్తుందని, ఓటిపిలు రావడం లేదని, చాలామంది రైతుల వద్ద స్మార్ట్ ఫోన్లు లేవని, ఉన్నా వినియోగంపై అవగాహన లేక దళారులకు ఆశ్రయించాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చేతికి వచ్చిన వరి పంటకు యూరియా దొరకకపోతే నష్టపోతామని రైతులు వాపోయారు.

## గ్యాస్ లీకేజీతో భారీ పేలుడు-వృద్ధురాలికి తీవ్రగాయాలు ఇల్లు ధ్వంసం.

వర్ని: ఫిబ్రవరి 27 (జనసంఘర్షణ)



బాన్సువాడ నియోజకవర్గంలో వర్ని మండలం నెహ్రూ నగర్ కాలనీలో ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్యాస్ సిలిండర్ లీకేజీ కారణంగా జరిగిన భారీ పేలుడు కారణంగా వృద్ధురాలికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వల్లూరి భూలక్ష్మి గురువారం రాత్రి భోజనం చేసిన అనంతరం నిద్రపోయారు. ఇంట్లో గ్యాస్ లీకేజీ తెలియకుండానే శుక్రవారం ఉదయం నిద్ర లేచి విద్యుత్ స్విచ్ ఆన్ చేయగానే ఒక్కసారిగా భారీ భారీ పేలుడు సంభవించింది. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండడంతో. సిలిండర్. ఫ్రిజ్జు పూర్తిగా దెబ్బతిని ఇంట్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో భూలక్ష్మికి శరీరంపై తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆమెను నిజాంబాద్ హాస్పిటల్కు తరలించారు. ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతున్నట్లు వైద్యులు తెలిపారు. పేలుడు ప్రభావంతో ఇంట్లో గొడలు పగిలి పూర్తిగా ధ్వంసం అయ్యాయి. స్థానికులు మంటలను అదుపు అదుపులోకి తీసుకురావడంతో సహకరించగా సమాచారం అందుకున్న పోలీసులు. ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గ్యాస్ లీకేజీ పై మరింత సాంకేతిక పరిశీలన కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. గ్రామస్తులు ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ గ్యాస్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి. లీకేజీ ఉంటే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష, జరిమానా..

నాగిరెడ్డిపేట; ఫిబ్రవరి 27 (జనసంఘర్షణ)



నాగిరెడ్డిపేట మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్న ఓ వ్యక్తికి ఎల్లారెడ్డి సివిల్ కోర్ట్ జడ్జ్ ఒకరోజు లేని శిక్ష 1100 జరిమానా విధించినట్టు నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ రోడ్ తెలిపారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం, రామయ్యపల్లి గ్రామానికి చెందిన వి నరేందర్ గౌడ్ మద్యం సేవించి వాహనం నడపడంతో పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచగా ఆయనకు జైలు శిక్ష జరిమానా పడినట్టు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపాడు.

## ప్రతి పేదోడికి సొంతింటి కల ప్రభుత్వ లక్ష్యం...

రాజంపేట : ఫిబ్రవరి (జనసంఘర్షణ)



ప్రతి పేదోడి సొంతింటి కలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజంపేట మండల కేంద్రంలో షేక్ అస్మా బేగంకు చెందిన ఇందిరమ్మ గృహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత పదేళ్ల బిఆర్‌యస్ ప్రభుత్వంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాజంపేట మండల కేంద్రంలో సుమారు 70 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదవ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెస్త చంద్రం, గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, ఉపసర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ, కిసాన్ సెల్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సాయిబాబా పటేల్, పొందుర్తి సర్పంచ్ బాబు,కాంగ్రెస్ నాయకులు జమీల్, శ్రీరామ్ సురేష్, ఆముదాల సురేష్, దగ్గరి నరేష్,రహమత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.


## కందకుర్తి పుష్కర ఘాటును పరిశీలించిన ప్రభుత్వ సలహాదారి ఎమ్మెల్యే

బోధన్: ఫిబ్రవరి 27జన సంఘర్షణ



గోదావరి పుష్కరాల దృష్ట్యా కందకుర్తి గ్రామంలోని పుష్కర్ ఘాట్‌లను బోధన్ ఎమ్మెల్యే సబ్-కలెక్టర్ బోధన్, తహశీల్దార్ రెంజల్ శుక్రవారం రోజున అధికారులతో కలిసి సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. తాగునీరు, పారిశుధ్యం, లైటింగ్, రోడ్లు, బారికేడింగ్, పార్కింగ్, భక్తులకు భద్రతా చర్యలు వంటి ప్రాథమిక సౌకర్యాలను సమీక్షించారు. పండుగ సురక్షితంగా, సజావుగా నిర్వహించడానికి సమన్వయం, సకాలంలో పనులు పూర్తి చేయడం, పరిశుభ్రత, సమర్థవంతమైన జనసమూహ నిర్వహణ, తగిన సౌకర్యాలను నిర్ధారించడానికి సంబంధిత విభాగాలకు అవసరమైన సూచనలు జారీ చేయబడ్డాయి. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మించిన ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కందకుర్తి గ్రామస్తులు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## కవితకు దిమ్మతిరిగే షాకిచ్చిన సీబీఐ!



జన సంఘర్షణ డెస్క్

ఢిల్లీ లిక్కర్ స్కామ్లో కీలక మలుపు చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఊరటనిచ్చిన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సవాలు చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్ వచ్చే వారం విచారణకు వచ్చే అవకాశం ఉంది. 2021లో ఢిల్లీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యం విధానంలో అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. 'సౌత్ గ్రూప్' ద్వారా రూ.100 కోట్ల ముడుపులు ఇచ్చారనే ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోంది. సీబీఐ అప్పీల్తో కవితకు మళ్లీ చిక్కులు ఎదురయ్యే అవకాశముంది.

# ముధోల్‌లో ఉచిత కంటి పరీక్షలు, కళ్ళద్దాల పంపిణీ కార్యక్రమం విజయవంతం

ముధోల్, ఫిబ్రవరి 27 (కరస్పాండెంట్ వన్నెకర్ లక్ష్మీకాంతం)



ముధోల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలు, కళ్ళద్దాల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కంటి ఆసుపత్రికి చెందిన డాక్టర్ శ్రీశ్వేత, డాక్టర్ అనిరుద్ధ కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్ళద్దాలను పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది, డ్రైవర్లు, గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమం విజయవంతంలో చురుగ్గా పాల్గొన్నారు. అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ అశోక్, జుబేర్, పోలీసు సిబ్బంది, సర్పంచ్ షబానా బేగం, కార్మికులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమం విజయవంతంలో కీలక పాత్ర పోషించారు. ప్రజారోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానికంగా ప్రశంసలు లభించాయి. ప్రజలకు సేవ చేయడంలో పోలీసు శాఖ మరోసారి తన నిబద్ధతను ప్రదర్శించింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రత్యేక సహకారం అందించినందుకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జానకి శర్మ, ఏఎస్పీ రాజేష్ మీనా, ఇన్‌స్పెక్టర్/సీఐ రవీందర్, ఎస్ఐ బిట్ల పెర్సిస్ నాయక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# టీచర్ల జీతాలు తగ్గించాలి

- విద్యా కమిషన్ సంచలనం రిపోర్ట్
- వారి జీతాలు, అలవెన్సులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారంగా ఉన్నాయి.. తగ్గించండి
- ప్రైవేట్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా తీసేయాలి

జన సంఘర్షణ డెస్క్




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యా కమిషన్ నివేదిక. ప్రభుత్వ టీచర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది జీతాలు మార్కెట్ ప్రమాణాల కంటే ఎక్కువగా ఉన్నాయని, వాటిని సమీక్షించి క్రమబద్ధీకరించాలని రేవంత్ రెడ్డికి నివేదిక అందజేసిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి వారికి పెరుగుతున్న జీతాలు, అలవెన్సులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారంగా మారాయని, దీంతో విద్యారంగం బలోపేతం చేయడం కష్టంగా మారుతుందని నివేదిక. టీచర్ల జీతాలు తగ్గించడం ద్వారా మిగిలిన నిధులతో స్కూళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించవచ్చని నివేదికలో పేర్కొన్న విద్యా కమిషన్. ప్రైవేట్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా తీయాలని రేవంత్ రెడ్డికి విద్యా కమిషన్ సిఫార్సు చేశారు.

## ఎన్ని ఇబ్బందులు ఎదురైనా....చదువును ఆపొద్దు

- విద్యార్థినులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉద్బోధ
- కోటగల్లి బాలికల పాఠశాలలో పునర్వినియోగ సానిటరీ ప్యాడ్లు పంపిణీ

నిజామాబాద్, ఫిబ్రవరి 27 (జన సంఘర్షణ )






ఎన్ని ఇబ్బందులు ఎదురైనా...చదువును అర్ధాంతరంగా ఆపొద్దని, ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో చక్కగా స్థిరపడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినులకు ఉద్బోధ చేశారు. నిజామాబాద్ నగరంలోని కోటగల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం పునర్వినియోగ సానిటరీ ప్యాడ్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలు సంయుక్తంగా 60 వేల పునర్వినియోగ సానిటరీ ప్యాడ్లను బాలికలకు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం కోటగల్లి బాలికల పాఠశాలలో 650 మంది బాలికలకు సానిటరీ ప్యాడ్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. ఈ ప్యాడ్లను ఏడాది కాలం పాటు పునర్వినియోగం చేసుకోవచ్చని, వీటిని వాడిన అనతరం శుభ్రపర్చుకుని చక్కగా ఆరబెట్టుకుంటే, తిరిగి వాటినే వినియోగించుకోవచ్చని సూచించారు. నెలసరి విషయంలో బాలికలు ఆందోళనకు లోను కావద్దని, మహిళలకు ఇది ప్రకృతి సహజంగా జరిగే పరిణామమని అన్నారు. హార్మోన్ల సమతుల్యత లోపిస్తే వైద్య పరీక్షలు జరిపించుకోవాలని సూచించారు. బాలికలు వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ, ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, బలవర్ధకమైన ఆహార పదార్థాలు తీసుకోవాలని అన్నారు. విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానం, గౌరవం లభిస్తుందని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా విద్యార్జనను కొనసాగించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్.బీ.ఐ రీజినల్ మేనేజర్ మహేశ్వరం, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ సునీల్, పాఠశాల హెచ్.ఎం సాయరెడ్డి, ఎస్.బీ.ఐ, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- వేసవిలో దాహార్తి సమస్య తలెత్తకూడదు
- అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష


నిజామాబాద్, ఫిబ్రవరి 27 (జన సంఘర్షణ )

నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీ.సీ హాల్ లో శుక్రవారం వారు సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై, నగర ప్రగతిపై సమీక్ష జరిపారు. ఆయా శాఖల వారీగా మంజూరైన పనుల గురించి ప్రస్తావిస్తూ, ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయి, ఏ మేరకు నిధులు ఖర్చు చేశారు, ఎక్కడెక్కడ సదుపాయాల పునరుద్ధరణ జరిగింది తదితర వివరాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలు డివిజన్లలో సీ.సీ, బీ.టీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు, రోడ్ల నిర్మాణాలు పెండింగ్ లో ఉండగా, వాటిని వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు. ముఖ్యంగా రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఎక్కడ కూడా దాహార్తి సమస్య నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అమృత్ పథకం కింద కొత్తగా 18 మంచి నీటి ట్యాంకులకు గాను 14 ట్యాంకుల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని, మిగితా నాలుగు ట్యాంకుల పనులను కూడా త్వరగా జరిపించాలని అన్నారు. అదేవిధంగా మంచినీటి పైప్ లైన్ విస్తరణ, భూగర్భ డ్రైనేజీ పనులను కూడా వేగంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, మహా ప్రస్తానం ఆకృతిలో స్మశాన వాటికను నిర్మించాలని, ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ సముదాయాలను పూర్తి చేయించి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడుతూ, విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పీ.ఎం.శ్రీ నిధులతో అర్బన్ ఏరియాలోని ఆరు పాఠశాలల్లో చేపట్టిన పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయించాలని అన్నారు. పన్నులను నూటికి నూరు శాతం వసూలు చేస్తూ, ఇరిగేషన్ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అర్బన్ లో ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు వేగంగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు. కాగా, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ పరీక్షలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్..

బీర్కూర్: ఫిబ్రవరి 27 (జనసంఘర్షణ)



బీర్కూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం సబ్ కలెక్టర్ డాక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి ఇంటర్మీడియట్ పరీక్షలను తనిఖీచేశారు. పరీక్ష కేంద్రంలోని ఏర్పాట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్న పత్రాల భద్రత, ఇన్విజిలేషన్ విధానాన్ని పరిశీలించారు. పరీక్షల్లో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనంతరం పాఠశాలలలో హాజరు రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ప్రతి విద్యార్థి పరీక్షాల పట్ల భయం దోలను చెందకుండా ధైర్యంగా సమయపాలనతో పరీక్షలు రాయాలని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గీత, పంచాయతీ కార్యదర్శి గంగారం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

ఎడపల్లి: ఫిబ్రవరి,27( జన సంఘర్షణ )



ఎడపల్లి మండలంలోని జానకంపేట చెరువులో పడి ఒక వ్యక్తి మృతి చెందారని ఎడపల్లి ఎస్సై రమ తెలిపారు. నిజాంబాద్ మండలం భాగ్యనగర్ ఖానాపూర్ గ్రామము చెందిన మాడే మస్నాజీ పని గురించి శుక్రవారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో తన యొక్క ద్విచక్ర వాహనంపై ఇంటి నుండి బయలుదేరి వెళ్ళినారు. తిరిగి ఈరోజు మధ్యాహ్నము కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా ఒక వ్యక్తి ఫోన్లో మాట్లాడి జాన్కంపేట్ గ్రామ శివారులోని అశోక్ సాగర్ ఒడ్డు పైన ద్విచక్ర వాహనము, ఫోను ఉన్నాయి అని ఫోన్లో మాట్లాడగా కుటుంబ సభ్యులతో సహా అశోక్ సాగర్ వద్ద వచ్చి చూడగా నిజంగా యున్నది. అశోక్ సాగర్ నీటిలో మృతి చెంది నీటిలో తేలాడుచు చిన్నది గమనించారు. కాల కృత్యాలకు వెళ్లి కాలకృత్యాలు ముగించుకునే క్రమములో ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో మునిగి ఈత రాక మృతి చెంది ఉండవచ్చు అని ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.

# కన్నుల పండువగా పెద్దమ్మ అమ్మవార్ల కళ్యాణోత్సవం..

బిక్కనూరు, ఫిబ్రవరి 27 : (జనసంఘర్షణ)

కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బాగిర్తిపల్లె గ్రామంలో పెద్దమ్మ-పెద్దిరాజుల వివాహ మహోత్సవం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహం మధ్య జరిగింది. స్థానిక ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది

**శాస్త్రోక్తంగా వివాహ వేడుక**

వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య, మంగళ వాయిద్యాల మోతతో వివావా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి కళ్యాణం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ నర్సింలు దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణ క్రతువును శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మహిళలు బోనాలు సమర్పించగా, నీటి కుండలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ దృశ్యాలు భక్తులకు కన్నుల పండువగా నిలిచాయి.



**ముఖ్య అతిథుల రాక**

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి, మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ వెంకటేష్ పాల్గొని అమ్మవార్లకు పట్టు వస్త్రాలు (చీరలు) సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

**ప్రముఖుల భాగస్వామ్యం**

వీరితో భరత్ సాయి మణికంఠ తో పాటు గ్రామ పెద్దలు, ముదిరాజ్ సంఘం నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. వివాహానంతరం నిర్వహించిన అన్నదాన వితరణ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. భక్తిభావంతో సాగిన ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గోదావరి పుష్కర్ ఘాట్‌ను సందర్శించిన ప్రభుత్వ ముఖ్య సలహాదారులు

బోధన్: ఫిబ్రవరి 27 జన సంఘర్షణ

రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలోని గోదావరి పుష్కర్ ఘాట్‌ను సందర్శించిన ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...2027లో రానున్న గోదావరి పుష్కరాలలో భాగంగా గోదావరి ఘాట్ వద్ద మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు.. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పనలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి అని కేవలం పుష్కరాల కొరకే కాకుండా పది కాలాల పాటు అభివృద్ధి పనుల్లో ఎలాంటి అవకతోలకు చోటు లేకుండా నాణ్యమైన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు...ఆయన




వెంట రెంజల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, గ్రంధాలయ చైర్మన్ రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగభూషణం రెడ్డి, యూత్ కాంగ్రెస్ బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్, కిసాన్ సెల్ ఎంఎల్ రాజు, సురేందర్ గౌడ్, సర్పంచ్లు గాయజుద్దీన్, బనుచందర్, వాగ్మేర్ మాధవ్, జుబేరుద్దీన్ ఓబీసీ సెల్ అధ్యక్షులు నితిన్ లచ్చావార్, పేపర్ మిల్ ఉప సర్పంచ్ అబ్జల్ ఖాన్, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్బోల్ల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ జావేద్, వినోద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గైని కిరణ్, మాజీ ఎంపీటీసీ బోగిడి పోచయ్య, అడ్వకేట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కెఎస్ఎస్ సర్వేను వేగవంతం చేయండి

◆ **పీకేయంఉ డా చైర్మన్ డాక్టర్ సురేష్ కుమార్**

రామకుప్పం ఫిబ్రవరి 27 జన సంఘర్షణ

ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని పీకేయంఉ. డా చైర్మన్ డాక్టర్ సురేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వీర్నమల పంచాయతీ పరిధిలో జరుగుతున్న కె ఎస్ ఎస్ సర్వేసు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేఎస్ఎస్ ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుతుందని అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల అందిస్తూ అందిన వారికి అందించే విధంగా ఇంటింటా తిరిగి సర్వే చేపట్టే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు పలు సమస్యల గురించి ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయన సొంత నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నట్లు తెలిపారు. గతంలో ఏమి జరిగిందన్న దానికన్నా ప్రస్తుతం రెట్టింపు అభివృద్ధి జరుగుతున్న దాన్నిబట్టి ప్రతి ఒక్కరు రుణపడి ఉంటామని ఆయన సూచించారు. త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను బలపరుస్తూ అత్యధిక స్థానాలు గెలుపొందే విధంగా ప్రతి ఒక్కరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వెంకటరమణ, కామరాజు నాయక్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునుస్వామి, సింగల్ విండో చైర్మన్ మహమ్మద్ రఫీ, మాజీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ సర్పంచులు జేఈ రాజారాం, ఆర్కే రామ్మూర్తి తో పాటు దళిత నేత పలువురు పాల్గొన్నారు.



# డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌పై దాడి చేసిన ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలి

కడప ఫిబ్రవరి 27 (జన సంఘర్షణ):

పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిబ్రవరి 26న జరిగిన ఘటనపై ఉమ్మడి కడప జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఎస్సి, ఎస్టీ ఉద్యోగుల సంఘం తీవ్ర ఆగ్రహం మరియుఆవేదన వ్యక్తం చేస్తోంది. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణలో భాగంగా డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న షెడ్యూల్ ట్రైబ్స్ సామాజిక వర్గానికి చెందిన భూతలింగేశ్వర్ప కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా దాడి చేయడం అత్యంత దారుణం, చట్ట విరుద్ధం, ప్రజాస్వామ్య విలువ లకు విరుద్ధం. విధి నిర్వహణలో ఉన్న ఒక ప్రభుత్వ అధికారిని అవమానించడం మాత్రమే కాకుండా కులం పేరుతో దూషిస్తూ దాడి చేయడం భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులపై ప్రత్యక్ష దాడి. ఈ చర్యలు ఎస్సీ ఎస్టీ, ఐపీసీ 25 323, 352, 353, యాక్ట్ 1989, 504 మరియు 506 కింద తీవ్ర నేరాలకు చెందుతాయి. కాబట్టి సంబంధిత అధికార యంత్రాంగం వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రిన్సిపాల్ ఇందిరా ప్రవర్తన ఒక్కరోజు జరిగినది కాదు. ఆమె కళాశాలలో బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై వివక్షత, అవమానం, మానసిక వేధింపులు కొనసాగుతున్నాయని పలువురు ఉద్యోగులు తెలియజేస్తున్నారు. ఈ పరిస్థితి విద్యా సంస్థలో భయానక వాతా వరణాన్ని సృష్టించింది. గతంలో కూడా ఆమె ప్రవర్తనపై అనేక సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. గత ఆగస్టు 1న విద్యార్థులను దారుణంగా కొట్టిన ఘటన వీడియో రూపంలో యూట్యూబ్ లో వైరల్ కావడం జరిగినది. అదే నెలలో సదర్ కళాశాల ఉద్యోగి శివప్రసాద్ పై పాదరక్ష లతో దాడి చేసిన ఘటనపై పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.భూతలింగేశ్వర పై దాడి జరిగిన ముందు రోజు జగదీష్ అనే ఒక డిగ్రీ విద్యార్థిపై రెండు పర్యాయాలు దాడి చేసి, అతని మొబైల్ స్వాధీనం చేసుకోవడం, అలాగే రికార్డు అసిస్టెంట్ చక్రవర్తి పై పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్‌లో ప్రశ్నాపత్రాలు దాచిన గదిలో దాడి చేయడం వంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆమె ప్రవర్తన ఎంత ప్రమా దకరంగా మారిందో తెలియజేస్తున్నాయి. గాంధీజీ, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కలలు కన్న సమానత్వ సమాజంలో ఇంకా దళితులు, గిరిజనులు ఇలాంటి అవమానాలు ఎదుర్కోవాల్సి రావడం బాధాకరం. ఇది కేవలం ఒక ఉద్యోగిపై దాడి మాత్రమే కాదు, సామాజిక న్యాయంపై జరిగిన దాడి. అందువల్ల ఇంటర్మీడియట్ విద్యా శాఖ ఉన్నతాధికారులు, కడప జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని ప్రిన్సిపాల్ ఇందిరాను తక్షణమే సస్పెండ్ చేయాలి. ఆమెపై , అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. సమగ్ర నిష్పక్షపాత విచారణ జరిపించాలి. బాధితులకు పూర్తి రక్షణ కల్పించాలి. ఈ డిమాండ్లను పట్టించుకోకపోతే మా సంఘం ఇతర ప్రజాసంఘాలతో కలిసి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు తీవ్ర ఉద్యమం చేపడుతుంది. ఈ అంశాన్ని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరిస్తున్నాము. న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు.




# వేతనం కోసం పోరు..సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి పిలుపు

◆ **సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్‌కి వినతి.**

తిరుపతి/ ఫిబ్రవరి 27 (జన సంఘర్షణ):

అంగనవాడిలకు కనీస వేతనం పెంచాలని, పెండింగ్‌ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్స్ చేసి మెయిన్ సెంటర్ గా మార్చాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ సెలవు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( సిఐటియు), ప్రగతిశీల అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో తిరుపతిలో కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు .ఈ ధర్నాకు అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు రేవతి అధ్యక్షతను వహిస్తూ. ధర్నా అనంతరం కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి ధర్నా సభ లో ప్రసంగిస్తూ 2019 నుండి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదన్నారు ఐ సి డి ఎస్ కి బడ్జెట్ అంగన్వాడీలకు వేతనం పెంచకపోవడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంగన్వాడీలకు తీవ్రమైన అన్యాయం చేసింది స్త్రీ శిశు సంక్షేమ శాఖకు కేవలం 4259లో కోట్లు కేటాయించారు ప్రస్తుతం అవసరాలకు ఈ బడ్జెట్ కేటాయింపు సక్రమంగా లేదన్నారు. పౌష్టికమైనటువంటి ఆహారానికి కూడా ఈ బడ్జెట్ సరిపోతుంది. పెరుగుతున్న ధరలు కనుగుణంగా వేతనాలు పెంచాలని 42 రోజులు చారిత్రాత్మకమైనటువంటి సమ్మెను నిర్వహించారు.ఈ సందర్భంగా 2024లో జూలైలో వేతనాలు పెంచుతామని రాతపూర్వకంగా మినిస్ట్రీ ఇచ్చిన ఈ బడ్జెట్లో పెంచకపోవడం దారుణం అన్నారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్ జయచంద్ర, జి బాలసుబ్రహ్మణ్యం, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.సాయిలక్ష్మి, అంగన్వాడి యూనియన్ నాయకురాలు వాణిశ్రీ భారతి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఆర్ లక్ష్మి ప్రసంగిస్త రాష్ట్రంలో ఇటీవల కొన్ని మినీ సెంటర్లు మెయిన్ సెంటర్ గా అప్డేట్ చేశారు ఇంకా కొంతమంది అర్హతకు ఉన్న మెనీ వర్కర్లకు 10వ తరగతి పాస్ మెయిన్ సెంటర్ కి అప్డేట్ చేయలేదు. రాష్ట్రంలో మరో 1810 మినీ సెంటర్లో క్వాలిఫై లేదని మెయిన్ సెంటర్ గా మార్చకపోవడం దుర్మార్గమన్నారు. మెనీ వర్కర్స్ కు పని హెల్పర్ గా పనిచేస్తుందన్నారు 2024 లో మార్చిలో అంగన్వాడీలకు గ్రాజిబిలి అమలు చేస్తామని జీవో నెంబర్ 8 ఇచ్చారు అయితే నేటికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గాజువిటీని చట్టాన్ని అమలు చేయడానికి గైడ్లైన్స్ మాత్రం రూపొందించకపోవడం దుర్మార్గమన్నారు. 2025లో డిసెంబర్ తర్వాత కొంతమందిని కూడా రిటైర్మెంట్ అయ్యారు ,మరి కొంతమంది సర్వీస్ లో ఉండి చనిపోయారు. వారికి ఎటువంటి బెనిఫిట్ రాలేదన్నారు. రూరల్ లో ఉన్న అంగన్వాడీ వర్కర్లకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు కాకపోవడం బాధాకరమన్నారు.. సంక్షేమ పథకాలు అన్నిటినీ అమలు చేయాలని డిమాండ్ చేస్తుంది. కావున ఈ సమస్యల పరిష్కారం కావాలని అన్ని ప్రాజెక్టుల దగ్గర రిలే నిరాహార దీక్ష నిర్వహించాలన్నారు,అదేవిధంగా కలెక్టరేట్ వద్ద గత మూడు రోజుల నుంచి ఆందోళన కార్యక్రమాలు కొనసాగించడం జరుగుతున్నది. ఈ సమస్య పరిష్కారం కాకపోతే మార్చి రెండో తేదీన విజయవాడలో జరిగే మహాధర్నాల జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పునుకుంటామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాజేశ్వరి శ్యామల ముని కుమారి నాగభూషణమ్మ, శాంతి పాండురంగమ్మ, భాగ్య నాగరాజమ్మ, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.






## పీఠాధిపతిని మర్యాదపూర్వకంగా కలిసిన..ఎస్‌సివి నాయుడు

శ్రీకాళహస్తి ఫిబ్రవరి 27 (జన సంఘర్షణ):




పట్టణంలో ఉన్న శుక బ్రహ్మ ఆశ్రమం పీఠాధిపతులు విద్యా స్వరూపానంద గిరి స్వామీజీని మాజీ శాసనసభ్యులు నాయుడు ఘనంగా సత్కరించారు. ఆశ్రమ పీఠాధిపతి విద్యా స్వరూపానంద స్వామి పిలుపుమేరకు ఎస్ సి వి నాయుడు పీఠాధిపతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆశ్రమ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఏప్రిల్ లో నిర్వహించే ఆశ్రమ వార్షికోత్సవాలు తదితర అంశాలపై చర్చించారు. సుఖ బ్రహ్మ ఆశ్రమం చేపట్టే ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తామని ఎస్ సి వి నాయుడు హామీ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలో నైతిక విలువలు పెంపొందించి, ఆధ్యాత్మిక చింతనతో సత్ప్రవర్తనతో ప్రతి వ్యక్తి నడుచుకునేలా చేసే గురుతర బాధ్యతలు ఆశ్రమ పీఠాధిపతులు తీసుకోవాలని, ధార్మిక ప్రచారాలు విస్తృతంగా నిర్వహించాలని ఎస్ సి వి నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సర్పంచ్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పాటి శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన... మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

శ్రీకాళహస్తి ఫిబ్రవరి 27 (జన సంఘర్షణ):



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫారం జాయింట్ సెక్రెటరీగా నియమితులైన కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి సన్మాన కార్యక్రమం శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొని, నూతన పదవి బాధ్యత చేపట్టిన కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, తిరుపతి శ్రీకాళహస్తి పార్లమెంటు పరిశీలకులు ఓడూరు గిరిధర్ రెడ్డి, కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు సూర్య ప్రకాశ్ రెడ్డి తదితరులు కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, ఉత్తరాజీ సర్వణ కుమార్, శ్రీవారి సురేష్, తీగల చిన్న, మాతయ్య, మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యం రాయల్, పటాన్ ఫరీద్, శివ కుమార్ యాదవ్, చందర్ రాజు, పెరుమాళ్ చౌదరి, కామి వెంకటేశ్వర్లు, గఫూర్, దూదాకుల సంఘం అధ్యక్షుడు బాబు, జూమ్లేష, గుణ, జీవీకే రెడ్డి, కుమార్, సునీత సింగ్, హిమబిందు, సుధాకర్ రెడ్డి, పురుషోత్తం గౌడ్, యోగ, జయ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన సదస్సు

పలమనేరు, ఫిబ్రవరి 27 (జన సంఘర్షణ):



స్థానిక ఎస్.వి.సి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, అనంతపురంలోని ఎస్.కె.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహకారంతో పీఎం–ఉష పథకంలో భాగంగా శుక్రవారం "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్" పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశులు అధ్యక్షతన ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశులు మాట్లాడుతూ...నేటి ఆధునిక సమాజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సరికొత్త సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే భవిష్యత్తులో రాణించగలరని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలమనేరు సి.ఐ మోహన్ రెడ్డి, చౌడేపల్లి సి.ఐ పి. సాయి ప్రసాద్ మాట్లాడుతూ...డిజిటల్ టెక్నాలజీని వాడుకునే క్రమంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం "ఎక్స్ ఎల్ఆర్" కంపెనీ ప్రతినిధులు, రిసోర్స్ పర్సన్లుగా విచ్చేసిన సుభాష్ చంద్రబోస్, కీర్తనలు ఏఐ వినియోగంపై సమగ్రంగా వివరించారు. మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్ ప్రాధాన్యత, వివిధ పరిశ్రమల్లో ఏఐ అప్లికేషన్స్, భవిష్యత్తులో ఈ రంగంలో విద్యార్థులకు లభించే ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. నందీశ్వరయ్య, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ షేక్ బెనజీర్, డాక్టర్ ఇ. వాసు, ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్షలు సజావుగా జరిగేలా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలి




**గుంటూరు :** జిల్లాలో పదవతరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పరీక్షా కేంద్రాలకు నియమించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై విద్యాశాఖ అధికారులకు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 16వ తేది నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 149 పరీక్ష కేంద్రాల్లో 26,699 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్ట్రాంగ్ రూముల నుంచి ఎస్కార్ట్స్ ద్వారా పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రం తీసుకురావడంతో పాటు నిర్ణీత సమయంలో ఇన్విజిలేటర్లకు సక్రమంగా పంపిణీ జరిగేలా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసేలా కేంద్రాల్లో ఏర్పాట్లను ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. పరీక్షల సమయంలో వదంతులు వ్యాప్తి చెందకుండా పర్యవేక్షించాలన్నారు. ప్రతిరోజు పరీక్ష ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సక్రమంగా ప్యాకింగ్ చేసి పూర్తి భద్రత మధ్య సకాలంలో పోస్ట్ ఆఫీస్ కు అందించాలన్నారు. విద్యాశాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు నిర్లక్ష్యం లేకుండా శిక్షణలో తెలియజేసిన మార్గదర్శకాల ఖచ్చితంగా పాటిస్తూ పదవ తరగతి పరీక్షల విధులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి పరీక్షలలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు నిర్వర్తించాల్సిన ప్రక్రియలపై రిసోర్స్ పర్సన్స్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు.

కార్యక్రమంలో ప్రాంతీయ సంచాలకులు లింగేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాష, డైరెక్టర్ కామన్ బోర్డు తిరుమలేష్, ఎంఈఓలు,చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## చలో విజయవాడకు అంగన్వాడీలు సిద్ధం కావాలి



**బాపట్ల :** అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని కోరుతూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బాపట్ల ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేఖ ఎలిజిబెత్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్మికులు, స్కీం వర్కర్లు వేతనాలు పెంచారని ఆందోళన చేస్తున్నా పట్టించుకోకుండా రాష్ట్రప్రభుత్వం ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల గిఫ్ట్ కూపన్లు ఇవ్వటం ఏంటని ప్రశ్నించారు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ ప్రభుతం పనిచేస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్‌కు నిర్దిష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని, పెండింగ్‌లో ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మే నెల అంగన్వాడి సెంటర్లకు సెలవులు ఇవ్వాలని, మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగక అంగన్వాడీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వేతనాలు పెరగక, మరోవైపు యాప్‌లతో పని భారంతో శారీరక, మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి వేల సంఖ్యలో పోస్ట్ కార్డుల ద్వారా ఉత్తరాలు రాసి బాపట్ల హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్ట్ బాక్స్ లో ఉత్తరాలను వేసి వినూత్న పద్ధతిలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్టిసి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు తిరుమల రెడ్డి,మున్సిపల్ యూనియన్ బాపట్ల జిల్లా కార్యదర్శి సామ్యూల్ మద్దతుని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఝాన్సీ, బ్యూలా,ప్రమీల బాపట్ల సిఐటియు నాయకులు శరత్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వం.. కార్యకర్తలకు శ్రీరామరక్ష



**బాపట్ల- :** జనసేన సభ్యత్వం కార్యకర్తలకు శ్రీరామరక్ష లాంటిదని బాపట్ల జనసేన పార్టీ ఇంచార్జ్ నామన వెంకట శివన్నారాయణ చెప్పారు. బాపట్లలో జనసేన పార్టీ సభ్యత్వం వేగవంతంగా జరుగుతుందన్నారు. శుక్రవారం బాపట్ల కొత్త బస్టాండ్ వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో కలిసి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై సభ్యత్వ నమోదుకు అధికంగా ముందుకు వస్తున్నారన్నారు. కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత కల్పించిన మొట్టమొదటి పార్టీ జనసేన పార్టీ గతంలో 500 రూపాయలుగా ఉన్న సభ్యత్వ రుసుము ప్రస్తుతం 400 రూపాయలుగా చేయటం జరిగిందన్నారు. ప్రస్తుతం పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలను ఉద్యమి గా గుర్తించి వారికి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా, పార్టీ కమిటీలలో చోటు కల్పించే అవకాశం అందిస్తుందన్నారు. కావున జనసేన పార్టీ శ్రేణులు అందరూ తప్పనిసరిగా సభ్యత్వ నమోదు చేసుకుని ఉద్యమీలుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు

# రైతు బలపడితేనే...రాష్ట్రానికి ఆర్థిక బలం

- రైతాంగానికి అండగా కూటమి ప్రభుత్వం
- వ్యవసాయ రంగాలకు రూ.53,752 కోట్లు
- ధరల స్థిరీకరణలో చరిత్రాత్మక నిర్ణయం
- గిట్టుబాటు ధరలకు ప్రభుత్వం కృషి
- హార్టికల్చర్ కు ప్రత్యేక ప్రాధాన్యం
- బర్లీ రైతులకు 275 కోట్లతో ఆదుకున్న ప్రభుత్వం
- 30 ఏళ్ల క్రితం కుప్పంలో మైక్రో ఇరిగేషన్
- అసెంబ్లీలో “ఎమ్మెల్యే ఏలూరి” ప్రసంగం



**గుంటూరు :**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలే ప్రాణాధారం అని స్పష్టం చేస్తూ ఎమ్మెల్యే ఏలూరి అసెంబ్లీలో విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. రైతు బలపడితేనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బలపడుతుందన్న నమ్మకంతో ప్రభుత్వం 2026--27 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు రూ. 53,752 కోట్లు కేటాయించిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు బడ్జెట్ను రూపొందించారని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ. 48,341 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది 53752 కోట్లు కేటాయించారని దాదాపు 11.2 శాతం బడ్జెట్ పెంపు జరిగిందన్నారు. ఇది కేవలం అంకెల పెరుగుదల కాదని, రైతాంగంపై ప్రభుత్వానికి ఉన్న నమ్మకం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఉన్న కట్టుబాటు అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

### రైతు సంక్షేమానికి భారీ నిధులు....

రాష్ట్రంలోని 46 లక్షల 86 వేల మంది అన్నదాతలకు “అన్నదాత సుఖీభవ” కింద ప్రతి రైతుకు రూ. 20,000 చొప్పున సహాయం అందించేందుకు గత ఏడాది రూ. 6,309 కోట్లు కేటాయించగా, ఈసారి రూ. 6,600 కోట్లు పొందుపరిచారని వివరించారు. 27 లక్షలకు పైగా వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ సరఫరా కోసం రూ. 13,700 కోట్లు కేటాయించడాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రస్తావించారు.

### ఇతర కేటాయింపులు:

ధరల స్థిరీకరణ నిధి -- రూ. 500 కోట్లకు పైగా ప్రభుత్వం కేటాయించిందన్నారు.వ్యవసాయ యాంత్రీకరణ రూ. 139 కోట్లు,పశు సంవర్ధక శాఖ రూ. 1,121 కోట్లు,మత్స్యశాఖ రూ. 523 కోట్లు ప్రకృతి వ్యవసాయం రూ. 208 కోట్లు, జలవనరులు, నీటి నిర్వహణ రూ. 14,276 కోట్లు,పంటల బీమా రూ. 250 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.రాష్ట్ర జీఎస్‌డీపీలో వ్యవసాయ రంగం 33% వాటా కలిగి ఉండగా, అందులో హార్టికల్చర్ రంగం దాదాపు 16% కంట్రిబ్యూషన్ ఇస్తోందని ఆయన గుర్తుచేశారు.

### ధరల స్థిరీకరణలో ...

గత రెండు సంవత్సరాల్లో ధరల స్థిరీకరణ నిధి ద్వారా ప్రభుత్వం రైతులను ఆదుకున్న తీరు చారిత్రాత్మకమని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు.
గత వైసీపీ ప్రభుత్వంలో రూ. 3,000 కోట్లు కేటాయించామని చెప్పి కూడా 10% కూడా ఖర్చు చేయలేదని, రైతులు ఇబ్బంది పడ్డ పట్టించుకోలేదని విమర్శించారు. మన ప్రభుత్వం గత బడ్జెట్‌లో రూ. 300 కోట్లు కేటాయించి, రైతుల అవసరాలకు అనుగుణంగా రూ. 600 కోట్లకు పైగా వినియోగించి అరటి, మామిడి, ఉల్లి, బర్లీ పొగాకు వంటి పంటలకు మద్దతు ఇచ్చిందన్నారు.

### బర్లీపొగాకు కొనుగోలు చరిత్ర...

ేశానికి విదేశీ మారకద్రవ్యం అర్జించి పెట్టే నల్లబర్లీ పొగాకు ధరలు పతనమై, వ్యాపారులు కొనుగోలు చేయక ఆందోళన ఉన్న రైతాంగానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచింది. క్వింటాలుకు రూ. 20,000 ఉన్న ధర రూ. 4,000--5,000కు పడిపోవడంతో తీవ్ర సంక్షోభం ఏర్పడిందని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. ప్రభుత్వం రూ. 275 కోట్లు కేటాయించి, దాదాపు 20 మిలియన్ కిలోల పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి 30--40 వేల చిన్న, సన్నకారు రైతులను ఆదుకుందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. “ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడే నిర్ణయం. ఎన్నో కుటుంబాలు ఆత్మహత్యల దారికి వెళ్లకుండా అడ్డుకట్ట వేసిన చర్య” అని పేర్కొన్నారు.

### హార్టికల్చర్‌పై ప్రత్యేక ఉదాహరణతో ఎమ్మెల్యే ఏలూరి ప్రసంగం.....

నేను పూర్తిగా వ్యవసాయ ఆధారిత నియోజక వర్గాన్ని రిప్రెజెంట్ చేస్తున్నాను. హార్టికల్చర్ హార్టికల్చర్ లో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేశాను. బొప్పాయి రైతుగా ఉన్నాను హార్టికల్చర్ కు ఈ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో సభ్యులకు ప్రజలందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. హార్టికల్చర్ రంగంలో 2020--21లో 15.56 లక్షల హెక్టార్లలో సాగు చేస్తే 400 లక్షల టన్నుల పంటను ఉత్పత్తి నమోదై, గ్రాస్ వాల్యూ అడిషన్ రూ. 1,52,950 కోట్లుగా ఉందన్నారు. 2025--26 నాటికి ఇది రూ. 1,07,422 కోట్లకు పెరిగిందని తెలిపారు. 2014--19 మధ్యలో 38 వేల కోట్ల నుంచి 80 వేల కోట్ల రూపాయలకి 17% వృద్ధి నమోదైతే, 2019--24 మధ్య ఆ ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా మోసపూరిత విధానాల వల్ల హార్టికల్చర్ పంట పండించే రైతాంగం పూర్తిగా దెబ్బ తిన్నదని గ్రోత్ రేట్ 9%కు పడిపోయిందని గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి ఇది ఒక సాక్ష్యం అన్నారు. మామిడి, అరటి, బొప్పాయి, టమోటా, ఉల్లి, కొబ్బరి, మిర్చి, ఆయిల్‌పామ్, వంకాయ వంటి పంటలపై క్లస్టర్ విధానంలో దృష్టి పెట్టినట్టు తెలిపారు. అనంతపురం జిల్లాలో రూ. 18,072 కోట్ల హార్టికల్చర్ ఉత్పత్తి, సత్యసాయి జిల్లాలో రూ. 11,754 కోట్ల ఉత్పత్తి నమోదవుతోందన్నారు.

### మైక్రో లెవెల్ ప్లానింగ్--కొమ్మనూతల మోడల్...

వైఎస్సార్ కడప జిల్లా కొమ్మనూతల గ్రామంలో 3,120 హెక్టార్లలో సాగులో 2,363 హెక్టార్లు హార్టికల్చర్ కింద ఉండి, 100% మైక్రో ఇరిగేషన్ అమలులో ఉందన్నారు. టిష్యూ కల్చర్ అరటి 1,742 హెక్టార్లు,టమోటా 507 హెక్టార్లు,ఇతర పంటలు114 హెక్టార్లు,రూ. 480 కోట్ల ఉత్పత్తిని రూ. 580 కోట్లకు పెంచే లక్ష్యంతో 224 హెక్టార్లలో కొత్త డ్రిప్, మల్చింగ్, ఎగబాకే టమోటా సాగు,720 టన్నుల ఎగుమతుల ప్రణాళిక రూపొందించారని తెలిపారు.

### మైక్రో ఇరిగేషన్ ప్రాధాన్యం...

30 ఏళ్ల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు మైక్రో ఇరిగేషన్ కాన్సెప్ట్ను కుప్పంలో మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. తరువాత టాస్క్ ఫోర్స్ చైర్మన్గా భారతదేశ వ్యాప్తంగా మైక్రో ఇరిగేషన్ ప్రాధాన్యతను విస్తృతంగా ప్రచారం చేశారని గుర్తు చేశారు. విద్యుత్ 35% ఆదా,ఎరువులు 40% ఆదా,శ్రమ 35% ఆదా,దిగుబడి 30--60% పెరుగుదల ఉంటుందని పేర్కొన్నారు. రూ. 800 కోట్లు ఖర్చు చేసి 1 లక్ష హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ అమలు చేస్తే, 7 సంవత్సరాల్లో రూ. 8,000 కోట్ల అదనపు ఆదాయం సాధ్యమని గణాంకాలు చెబుతున్నాయని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.

### ఆయిల్‌పామ్ విస్తరణ....

రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.49 లక్షల ఎకరాల్లో సాగవుతున్న ఆయిల్‌పామ్‌ను బాపట్ల, మార్టూరు, అద్దంకి, కొండేపి ప్రాంతాలకు విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### సిబ్బంది కొరతపై విజ్ఞప్తి...

హార్టికల్చర్ శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, అగ్రికల్చర్ అధికారులతో పోలిస్తే ఆర్టికల్చర్ అధికారుల నెంబర్ చాలా తక్కువగా ఉందని పేర్కొన్నారు. హార్టికల్చర్ అధికారుల నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. స్వర్ణ గ్రామాలలో పనిచేస్తున్న హార్టికల్చర్ అసిస్టెంట్స్ ను పూర్తిస్థాయిలో హార్టికల్చర్ డిపార్ట్మెంట్ కు కేటాయించేలా చూడాలన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి చేశారు.

### రైతు ఓటు బ్యాంకు కాదు....

ప్రభుత్వం రైతాంగాన్ని ఓటు బ్యాంకుగా కాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా చూస్తోందని అందుకే అంకెలకే పరిమితం కాకుండా ఆ అంకెల వెనుక ఉన్న భావాన్ని అర్థం చేసుకుని పనిచేస్తోందని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు.

వ్యవసాయం, హార్టికల్చర్, అనుబంధ రంగాల సమగ్రాభివృద్ధితో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే ఏలూరి విశ్వాసం వ్యక్తం చేశారు.

# రోడ్డుపై మొరంకుప్పలు వ్యక్తికి తీవ్ర గాయాలు

రుద్రూర్. ఫిబ్రవరి 27 (జనసంఘర్షణ)

రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాస్త్ర సాంకేతిక కళాశాల వద్ద శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. అక్బర్ నగర్ గ్రామానికి చెందిన కత్తి గంగారం తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు విస్తరణ పనుల నిమిత్తం అక్కడ వేసిన మొరం కుప్ప పైకి ద్విచక్ర వాహనం వెళ్లడంతో ప్రమాదం జరిగింది. మూలమలుపు వద్ద రోడ్డుపై మొరం కుప్పలు వేయడం వల్ల శుక్రవారం సుమారు 8 ద్విచక్ర వాహనదారులు పడిపోయినట్లు స్థానికులు తెలిపారు.



జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం · తెలుగు దినపత్రిక
శనివారం
28 ఫిబ్రవరి 2026

# ఎంపీపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ



**కర్లపాలెం :**
జిల్లా స్థాయి తెలుగు,హిందీ,ఇంగ్లీషు నాటికల పోటీలలో ఎంపీపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రధమ,ద్వితీయ స్థానాలలో ప్రతిభకనబరచడం అభినందనీయమని జడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పిట్టు విజయభాస్కరరెడ్డి అన్నారు.కర్లపాలెం ఎంవిరాజుపాలెం మోడల్ స్కూల్ విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ ఎం డి.సౌజన్య మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు సంధ్యా శివముఖి,షేక్ ఆఫీఫా,నాగ రుష్యంత్ రెడ్డి,శిరీదుర్గా,రేవతి ,అక్షర్ లు హిందీ ,తెలుగు నాటికలలో ప్రధమ స్థానం,ఇంగ్లీషు లో ద్వితీయ స్థానం సాదించారన్నారు.విద్యార్థులకు మెమోంటో ,బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.ఇందుమతి,జి.పద్మలలిత, పి.ఉషాకిరణ్, కె.సునీత ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కల్తీ పాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం



**బాపట్ల :**
కల్తీ పాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బాపట్ల జిల్లా ఆహార భద్రతా తనిఖీ అధికారి ప్రణీత్ తెలిపారు. ఇటీవల రాజమహేంద్రవరంలో పాల కల్తీ ఘటనా నేపథ్యంలో బాపట్ల జిల్లాలోని పాల డెయిరీలన్నిటిని తనిఖీ చేశారు. శుక్రవారం బాపట్ల పట్టణంలోని పలు పాల డెయిరీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాల నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రిలో పాల కల్తీ వల్ల మృతి చెందిన అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించటంతో బాపట్ల జిల్లాలో ఆహార భద్రత తనిఖీ అధికారులు ఆయా పాల అమ్మకపు కేంద్రాల వద్ద, డెయిరీ ల వద్ద ముమ్మరంగా తనిఖీలను విస్తృతంగా చేపట్టటం జరిగిందన్నారు. ప్రజా ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని, కల్తీ లేని పాలను ప్రజలకు విక్రయించేలా చూడాలని పాల వ్యాపారులతో ఆయన పేర్కొన్నారు. ఆహార భద్రత కమిషనర్ ఆదేశాల మేరకు పాల విక్రయ కేంద్రాలపై తనిఖీలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో పాలను తనిఖీలు చేసి శాంపిల్స్ పరీక్షా కేంద్రాలకు తరలిస్తామన్నారు. ఎటువంటి కల్తీ ఉన్నట్లు తేలిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రణీత్ హెచ్చరించారు. ప్లాస్టిక్ బాటిల్ లో కానీ, అల్యూమినియం డబ్బాల్లో కానీ పాలను నిల్వ చేయకూడదన్నారు. కేవలం స్టెయిన్లెస్ స్టీల్ పాత్రలోనే పాలను నిల్వ చేయాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ తనిఖీ లలో ఆహార భద్రతా తనిఖీ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

# ఆపదలో అండగా ఎమ్మెల్యే “సాంబన్న”

- **పేద ముస్లిం కుటుంబానికి ఎమ్మెల్యే ఏలూరి చేయూత**
- **క్యాన్సర్‌తో బాధపడుతున్న కుంకలమర్రు రిజ్వానాకు రూ.6 లక్షల ఎల్‌ఓసి మంజూరు**
- **వ్యవసాయ కూలీ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసా**



**(పర్చూరు):** ఆర్థిక ఇబ్బందులతో వైద్యం అందక ఇబ్బంది పడుతున్న పేద ముస్లిం వ్యవసాయ కూలీ కుటుంబానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అండగా నిలిచారు. కుంకలమర్రు గ్రామానికి చెందిన రిజ్వానా క్యాన్సర్‌తో బాధపడుతున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.6 లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయించి అత్యవసర చికిత్సకు మార్గం సుగమం చేశారు. దీంతో ఆ కుటుంబానికి ఆర్థిక చేయూత అందించి ఎమ్మెల్యే ఏలూరి కొండంత అండగా నిలిచారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మరోసారి సేవాభావాన్ని చాటిచెప్పారు. మండలంలోని కుంకలమర్రు గ్రామానికి చెందిన రిజ్వానా--భాషా దంపతులు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. రిజ్వానా క్యాన్సర్‌తో బాధపడుతూ అత్యవసర వైద్యం అవసరమైంది. గుంటూరులోనే ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్సకు వెళ్లారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న ఆ కుటుంబం చికిత్స చేయించుకునే పరిస్థితి లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ విషయం కుంకలమర్రు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, పీఏసీఎస్ అధ్యక్షుడు బంగారు బాబు ద్వారా ఎమ్మెల్యే దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తన సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధికి లేఖ రాశారు. ఎమ్మెల్యే ఏలూరి కృషితో ప్రభుత్వం రూ.6 లక్షల ఎల్‌ఓసి మంజూరు చేసింది. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్న ఈ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. రోజువారీ కూలి ఆదాయంతోనే కుటుంబాన్ని పోషిస్తున్న పరిస్థితుల్లో భారీ వైద్య ఖర్చులు భరించడం వారికి సాధ్యంకాలేదు. ఎమ్మెల్యే చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్‌ఓసి మంజూరు కావడంతో రిజ్వానాకు అవసరమైన వైద్యం అందుబాటులోకి వచ్చింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “పేదల ఆరోగ్యం ప్రభుత్వానికి ప్రాధాన్యం. అత్యవసర వైద్యం అవసరమైన ప్రతి అర్హ కుటుంబానికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటాం” అని తెలిపారు.సహాయం అందినందుకు రిజ్వానా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు కూడా ఆయన సేవా దృక్పథాన్ని అభినందిస్తూ, పేదల పక్షాన నిలిచే నాయకుడిగా ప్రశంసించారు.

# ఆవిష్కరణాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలి

- యూఎస్ఏ లోని యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా గ్లోబల్ ఫెల్లోషిప్ ప్రోగ్రాం మెంటర్ డాక్టర్ సునీత చంద్రశేఖర్ శ్రీనివాస్
- విజ్ఞాన్ ఫార్మసీలో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ ఫార్మ్.డీ కాన్ఫరెన్స్









**గుంటూరు**
ఫార్మ్.డీ విద్యార్థులు తమ విజన్, మిషన్ స్పష్టంగా నిర్దేశించుకుని ఆవిష్కరణాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలని యూఎస్ఏ లోని యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా గ్లోబల్ ఫెల్లోషిప్ ప్రోగ్రాం మెంటర్ డాక్టర్ సునీత చంద్రశేఖర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మసీ ప్రాక్టీస్, యూఎస్ఏలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లే, అవెనీడ ఇన్నోవేషన్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో “ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎంపవరింగ్ ఫార్మ్.డీ త్రూ ఇన్నోవేషన్, క్లినికల్ ఎక్సలెన్స్ అండ్ కెరీర్ రెడీనెస్ ( ఈపీఐసీ--2026)” అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూఎస్ఏ లోని యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా గ్లోబల్ ఫెల్లోషిప్ ప్రోగ్రాం మెంటర్ డాక్టర్ సునీత చంద్రశేఖర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు (ఏఐ) ఉద్యోగాలను తీసుకుపోదని, దాన్ని సృజనాత్మకంగా ఉపయోగించగలిగిన వారికే భవిష్యత్తు ఉంటుందని ఆమె పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని భయపడకుండా, దానిని వైద్య రంగ అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. భారతదేశంలో ఆశా వర్కర్లు మరియు ఫ్రంట్‌లైన్ హెల్త్ వర్కర్లు ప్రపంచంలోనే అతిపెద్ద నెట్‌వర్క్‌గా పనిచేస్తున్నారని ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను ప్రజలకు చేరవేయడంలో వారి పాత్ర విశేషమని కొనియాడారు. విధానాలను (పాలసీలు) కేవలం పత్రాలకే పరిమితం చేయకుండా, వాటిని ప్రజల జీవితాల్లో అమలు చేయడమే నిజమైన విజయమని స్పష్టం చేశారు. అలాగే “సైలెంట్ పాండమిక్” అనే అంశాన్ని వివరిస్తూ.. మధుమేహం, రక్తపోటు, మానసిక ఆరోగ్య సమస్యలు వంటి సంక్రమణేతర వ్యాధులు నిశ్శబ్దంగా విస్తరిస్తున్నాయని హెచ్చరించారు. ఈ వ్యాధులపై సమాజంలో అవగాహన పెంచి, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరమని తెలిపారు. ఫార్మసీ విద్యార్థులు సమాజ ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులు క్లినికల్ నైపుణ్యాలు, పరిశోధనా దృక్పథం, కెరీర్ అవకాశాలపై అవగాహన పెంపొందించుకోవాలని, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడగల సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన యూఎస్ఏ లోని అవెనీడ ఇన్నోవేషన్స్ సీఈవో డాక్టర్ కార్తీక్ రాకం మాట్లాడుతూ ఫార్మ్.డీ చదివే విద్యార్థులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా, స్వయం ఉపాధి దిశగా ఆలోచించాలని పిలువునిచ్చారు. ఫార్మసీ విద్య అనేది వైద్యరంగంలో విశాల అవకాశాలను కలిగి ఉందని, క్లినికల్ సేవలు, హెల్త్ టెక్నాలజీ, ఫార్మాకోవిజిలెన్స్, మెడికేషన్ థెరపీ మేనేజ్‌మెంట్, డిజిటల్ హెల్త్ ప్లాట్‌ఫార్మ్‌లు వంటి రంగాల్లో స్టార్టప్‌లు ప్రారంభించవచ్చని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యరంగంలో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ఈ నేపథ్యంలో ఫార్మ్.డీ విద్యార్థులు సమస్యలను గుర్తించి వాటికి వినూత్న పరిష్కారాలు అందించగలగాలని సూచించారు. “ఉద్యోగం కోసం ఎదురుచూడకండి -- మీరు ఉద్యోగాలను సృష్టించే నాయకులుగా ఎదగండి” అని ఆయన పేర్కొన్నారు. ఫార్మసీ ఎంటర్‌ప్రెన్యూర్షిప్‌లో విజయవంతం కావాలంటే క్లినికల్ నైపుణ్యాలలో పట్టు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన, వ్యాపార నిర్వహణలో ప్రాథమిక జ్ఞానం వంటి మూడు ముఖ్యమైన అంశాలు అవసరమని తెలిపారు. స్టార్టప్ ప్రారంభించేటప్పుడు మార్కెట్ అవసరాలను అర్థం చేసుకోవడం, రోగి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం, నైతిక విలువలను పాటించడం అత్యంత ముఖ్యమని చెప్పారు. అంతేకాకుండా, నెట్‌వర్కింగ్, మెంటర్‌షిప్ మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలు విజయానికి కీలకమని వివరించారు. యువ ఫార్మసీ విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి హెల్త్‌కేర్ సేవలను మరింత సమర్థవంతంగా అందించవచ్చని సూచించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న ఆరోగ్య సేవల అంతరాన్ని తగ్గించడంలో ఫార్మసీ స్టార్టప్‌లు కీలక పాత్ర పోషించగలవని తెలిపారు. భారతదేశం వంటి దేశాల్లో ఆరోగ్య రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, సరైన ఆలోచనతో ముందడుగు వేస్తే ఫార్మ్.డీ పట్టభద్రులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందగలరని ఆయన అన్నారు. చివరగా, విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికి తీసుకుని, సమస్యలను అవకాశాలుగా మలుచుకోవాలని, సమాజానికి ఉపయోగపడే ఆరోగ్య పరిష్కారాలను అందించే నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రయల్ అనలిటిక్స్ అండ్ ఇన్‌సైట్స్ మేనేజర్ డాక్టర్ హరి కిరణ్ గెల్లేల, క్లినికల్ ట్రయల్ సపోర్ట్ మేనేజర్ డాక్టర్ థెరిసా మనస్వి, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాస బాబు, కన్వీనర్ డాక్టర్ సతీష్ ఎస్. గొట్టిపాటి, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, కన్వీనర్లు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
జన సంఘర్షణ దిన పత్రికలో పనిచేయుటకు
జిల్లాల వ్యాప్తంగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గల
వారికి ఆర్.సి. ఇంచార్జీలు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి,
యువకులు కావలేను. సీనియర్‌లకు ప్రాధాన్యత ఇవ్వబడును
వివరాలకు సంప్రదించండి 63050 26524

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co